# S.Ch.V.P.M.R GOVERNMENT DEGREE COLLEGE GANAPAVARAM




# నవ కల్పన

# NAVA KALPANA

## College News Letter

## DECEMBER

## 2023

Newsletter Name: NAVA KALPANA (నవ కల్పన)



# Vision of the College

*To evolve as a Center of Academic Excellence cultivating quality human resource*

**Editorial Board Month: DECEMBER Year: 2023 Vol: IV Issue: 6**


| | | |
|---|---|---|
| Editor in Chief | : | Dr.P. Nirmala Kumari |
| Editor | : | Dr.G. Venkata Ramana |
| Sub Editor | : | Dr.Ch.Anuradha |


## From Principal's Desk (Brief Overview Of all events)

*The month of December is the iconic month of the year and in the college history as well. The First reason is the NAAC Peer Team visit of the institution for Cycle 3 Accreditation is completed on 14.12.2023 & 15.12.2023. Chairperson Dr. Tarun Pratap Singh, Member Coordinator Dr. Asha Ram Tripathi and Member Dr.Jayanthi Suresh Bhai Chaudari explored various facets of the institution ranging from the teaching learning process to the effectiveness of student support servicesand have given valuable and constructive inputs.Our college god B grade with 2.39 CGPA.*

*And the second one is the Birth Anniversary Celebrations of Our College Founder Sri Chintalapati Vara Prasada Murthi Raju.*

*On the occasion of " National Mathematics Day" marking the birth anniversary of Srinivasa Ramanujan- A self Taught Mathematical Genius, the department of Mathematics conducted a series of events in the college.*

*The State Level Online Quiz Conducted By The Department Of Commerce on the occasion of National Consumer Rights Day 24.12.2023, GDC, Eluru, And Received Participation Certificates.*

*NSS units 1&2 and the Department of Social Work (includes all the departments) in Association with Primary Health Centre Ganapavaram organised World AIDS Day Program and started rally from the college.The principal Dr P Nirmala Kumari has started the rally from the college to the PHC. Medical officer Praveen and Hospital staff students and our college students given slogans on HIV/ AIDS and aware the people on the road and shops.*

## Contents — Page No


| Contents | Page No |
|---|---|
| 1. Staff Achievements (Awards and Achievements) | 3 |
| 2. Students' Achievements (Awards and Achievements) | 3 |
| 3. Community Corner (Extension and Outreach Activities) | 3 |
| 4. News from Departments (Departmental Activities) | 4 |
| 5. Alumni Corner | 29 |
| 6. Sports and Cultural Corner | 29 |
| 7. Research and Capacity Building Programmes (MoUs, Trainings organized by the Institution, HVPE Activities) | 29 |
| 8. Upcoming Events | 29 |
| 9. Any other Important and Relevant Information related to The Institution like Donations by Philanthropists, Community etc. | 29 |
| 10. Press Clippings | 30 |

**1. Staff Achievements (Awards and Achievements)**

**2. Students' Achievements (Awards and Achievements)**

**Mrs Bala Manikanta Madam, Faculty in Commerce interacting with the parent of an irregular student and counselling her through the Mentor Mentee System.**




Keeping in view the lack of attendance of the students, the computer applications department organized a parent's meeting in the principal chamber.







**3. Community Corner (Extension and Outreach Activities)**

## 4. News from Departments (Departmental Activities)




The Department of Telugu incharge attended the III Semester University Final Examination Flying Squad from 18th December to 31 St December 2023.








## INSTITUTIONAL LEVEL ACTIIVITY

## VIKASIT BHARAT_







## II. NAAC Cycle 3 Accreditation Peer Team Visit- 14.12.2023 & 15.12.2023

NAAC Peer Team visit of the institution for Cycle 3 Accreditation is completed on 14.12.2023 & 15.12.2023. Chairperson Dr. Tarun Pratap Singh, Member Coordinator Dr. Asha Ram Tripathi and Member Dr.Jayanthi Suresh Bhai Chaudari explored various facets of the institution ranging from the teaching learning process to the effectiveness of student support services and have given valuable and constructive inputs.







గణపవరం : స్థానిక శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను NAAC (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ సెల్) బెంగళూరు బృందం వారు డిసెంబర్ 14 తారీఖున సందర్శించడం జరిగింది. పీర్ కమిటీ లో డా.తరుణ్ ప్రతాప్ సింగ్ చైర్మన్, డా.ఆశారాం త్రిపాఠి మెంబర్ కో ఆర్డినేటర్, డా.జయంతి సురేష్ భాయ్ చౌదరి మెంబర్ గా ఉన్నారు.మొదట కళాశాలకు సంబంధించిన విషయాలన్నిటిపై సమగ్రంగా ప్రిన్సిపల్ గారు డా.పి.నిర్మల కుమారిగారు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నాక్ బృందం వారికి వివరించడమైనది.తర్వాత ఫిజిక్స్, కెమిస్ట్రీ,ఎకనామిక్స్, కామర్స్, హిస్టరీ, కంప్యూటర్ అప్లికేషన్స్, బోటనీ, డిపార్ట్మెంట్స్, తమతమ డిపార్ట్మెంట్ గురించి ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. తర్వాత నాక్ బృందం వారు కళాశాలలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లను,లైబ్రరీ, ప్లేస్మెంట్ సెల్ జె కే సి సెల్, జిమ్నాజియం క్యాంటీన్, లాబ్స్, సెల్స్, క్లబ్స్ లను పరిశీలించి,కొన్ని ప్రశ్నలు వేసి,అడిగి తెలుసుకున్నారు.

**కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా. సి హెచ్ కృష్ణ గారితో నాక్ బృందం సమావేశం ఇవ్వడం జరిగింది. తర్వాత కళాశాల ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ కమిటీ వారితోను, నాన్ టీచింగ్ స్టాఫ్ మెంబెర్స్ తోను, విద్యార్థులతోనూ,విద్యార్థుల తల్లిదండ్రులతోనూ,కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులతోనూ, ఇంటరాక్టివ్ సెషన్ ను నిర్వహించటం జరిగింది. కళాశాల IQAC మెంబెర్స్ & కోఆర్డినేటర్ లతో చివరిగా సమావేశమయ్యారు.చివరగా విద్యార్థులందరూ అత్యుత్తమంగా, అద్భుతంగా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించడం జరిగింది.భరతనాట్యం,కోలాటం, జానపదనృత్యం,యోగ,గోదావరి అందాలని తెలిపే సాంస్కృతిక ప్రదర్శన మొదలగు ప్రదర్శనలు విద్యార్థులు ఇవ్వడం జరిగింది.రేపు అనగా 15 డిసెంబర్ 2023 తేదీ కూడా కళాశాలలో రెండో రోజు కూడా NAAC బృందం పర్యటిస్తారని ప్రిన్సిపల్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆలంనీ సభ్యులు సి పి డి సి మెంబర్స్ అందరూ హాజరవడం జరిగింది.**

**Peer team members**

| Sl. No | Name and Address | Specialization, Category & Gender |
|---|---|---|
| 1. | **Dr. Tarun Pratap Singh**<br>Director, Symbiosis Institute of Geoinformatics, Symbiosis International University, Atur Centre, Model Colony<br>Pune-411016, Maharahstra | Geoinformatics, Environment Sciences<br>(M)<br>**Chairperson** |
| 2. | **Dr. Asha Ram Tripathi**<br>Professor Ex- Dean Head Faculty Of Commerce ExDean Of Students Ex- Coordinator, Mmak Banaras Hindu University,<br>Varanasi – 221005, Uttar Pradesh | Commerce, Business & Management<br>(M)<br>**Member Co-ordinator** |
| 3. | **Dr. Jayanti Suresh Bhai Chaudhari**<br>Principal, Shri Morarji Desai Arts & Commerce College,<br>Valod, Dist. – Tapi. (394630), Gujarat | Tribal regional Language and Literature<br>(M)<br>**Member** |

**III.Birth Anniversary of College Founder Sri Chintalapati Vara Prasada Murthy Raju-16.12.2023**

104th Birth Anniversary of College Founder, Gandhian Philosopher, Freedom Fighter Sri Chintalapati Vara Prasada Murthy Raju Government Degree College was observed on 16.12.2023. Prinicpal Dr.P.Nirmala Kumari, Teaching & Non-Teaching Staff & Students paid homage to the great philanthropist.

**చింతలపాటి సీతా రామచంద్ర వరప్రసాద మూర్తిరాజు** ప్రముఖ గాంధేయవాది. స్వాతంత్ర్యసమరయోధులు. 1800 ఎకరాలు దానం చేసిన దాత. సర్వోదయ ఉద్యమానికి చేయూత అందించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక అయ్యారు. ఆక్వా పరిశ్రమకు ఆద్యుడుగా గుర్తింపుపొందాడు. ఆయన విద్యాదాత, అభినవ భోజుడు, గాంధేయవాది కూడా. పశ్చిమగోదావరి జిల్లా రాజకీయ ప్రముఖుడు. ఆయన కొల్లేరు రాజుగా గుర్తింపు పొందారు.

తన 1800 ఎకరాల ఆస్తిని ధర్మసంస్థ ఏర్పాటుకు దానంగా ఇచ్చారు. 14 కళాశాలలు, 58 ప్రాథమిక, ఉన్నత పాఠశాలలు స్థాపించి గ్రామీణ ప్రాంతాల్లో విద్యావ్యాప్తికి అవిరళ కృషి చేశారు. స్త్రీ విద్యను ప్రోత్సహించారు . కొల్లేరు కార్మికుల సంక్షేమానికి కృషి చేయడంతో పాటు, ఆక్వా పరిశ్రమకు బీజం వేశారు. 1919 డిసెంబరు 16 న తణుకు సమీపంలోని సత్యవాడలో జన్మించిన ఆయన జమిందారీ కుటుంబానికి చెందిన చింతలపాటి బాపిరాజు, సూరాయమ్మల ఏకైక సంతానం. ఆయనకు కలిగిన ఒక్కగానొక్క కుమారుడు చిన్నతనంలోనే కన్ను మూయగా భార్య సత్యవతీదేవి 2010లో పరమపదించారు.

మహాత్మాగాంధీ అడుగుజాడలు గాని, ఆయన దేశ ప్రజలకు అందించిన సందేశాలు గాని మన సామాజిక రంగంలో ఈ నాటికీ మనుగడ సాగిస్తున్నాయంటే ప్రధన కారణం కొద్దిమంది మహానుభావులు మన మధ్య ఉండటమే. ఆ కొద్దిమందిలో "మహాదాత" మూర్తిరాజు గారికి అగ్రతాంబూలం ఇవ్వవలసివుంది. యువ ప్రాయం నుండి దేశభక్తిని రంగరించుకొని, గాంధీజీ, వినోబాల ప్రభావంతో తమకంటూ సిద్ధంతాలను ఏర్పరచుకొని, మహోన్నత ఆశయాలతో, లక్ష్యాల కార్యచరణతో సామజిక సేవకు ఉద్యమించి ప్రతిహతంగా ముందుకుసాగారు. 1942 నుంచి ఈనాటి వరకు సాగిన మహోజ్వల జీవితయానంలో మహోన్నత శిఖరాలనూ అధిగమించారు. చేదు అనుభవాలనూ స్వంతం చేసుకున్నారు. లక్ష్యసిద్ధికి, ఆశయ సాధనకు తమ నిండు జీవితాని అంకితం చేసిన "మహాదాత" మూర్తిరాజుగారు స్థితప్రజ్ఞతో ఉత్థానపతనాలన్నిటినీ సమదృష్టితోనే అవలోకిస్తూ ముందడుగువేశారు. రాబోయే తరాల వారందరికీ దీపకళికవలె భాసిల్లుతున్న మహామనీషి మూర్తిరాజుగారి ఆదర్శ జీవితం క్షీరనీర న్యాయంతో పరిచయమాత్రంగా అందిస్తున్న జీవనయానం ప్రారంభాన్ని ఈ తొలి అధ్యాయంలో గమనించండి. మూర్తిరాజుగారి తాత పేరు చింతలపాటి సుబ్బరాజు. స్వస్థలం భీమవరం తాలూకా చినఅమిరం గ్రామం. వ్యవసాయం పెద్ద ఎత్తున చేయాలనే తలంపుతో చినఅమిరం నుంచి అదే తాలూకాలోని చిననింద్రకొలనుకు కుటుంబ సమేతంగా చేరుకున్నారు. సుబ్బరాజుగారికి ఇద్దరు కొడుకులు. మూర్తిరాజు, బాపిరాజు. ఇరువురూ యువప్రాయంలోకి అడుగుపెట్టబోతున్నవారే. ఆనాడు చిననింద్రకొలను ప్రాంతమంతా నూజివీదు జమిందారుల హయాంలో ఉండేది. నిరంకుశంగా భూమి శిస్తు వసూళ్ళు చేసేవారు. సుబ్బరాజుగారు వ్యవసాయం నిమిత్తంకొన్ని భూములను కౌలుకు తీసుకున్నారు. ప్రతీ సంవత్సరం రాబడి సరిపోక అప్పులు చేయవలిసి వచ్చేది. అయినప్పటికీ, ఆరుగాలం కష్టపడి సేద్యం చేస్తూ అప్పులు తీరుస్తుండేవారు.

బాపిరాజుగారి అన్నగారి పేరు మూర్తిరాజు. ఆయన ఇంటిపనులనే ప్రధానంగా చూసుకునేవారు. ఇతర వ్యవహారాలు, వ్యవసాయం బాధ్యలన్నీ తమ్ముడు బాపిరాజుకే అప్పగించారు. బాపిరాజు స్వతహాగా కష్టజీవి. పొద్దు పొదవక పూర్వమే వేగుచుక్క పొడవగానే నిద్ర లేచి, పొలాల వద్దకు వెళ్ళి పనులు పురమాయించేవారు. తానూ కష్టించేవారు. జాము పొద్దు ఎక్కిన తర్వాత ఇంటికి వచ్చి భోజనం చేసి, మళ్ళీ వెంటనే పొలం పనులకు వెళ్ళేవారు. చీకటి పడేవేళకు ఇంటికి వచ్చేవారు. బాపిరాజుగారి కుమారుడే ఈ గ్రంథం కథానాయకుడు. ప్రముఖ గాంధేయవాది శ్రీ చింతలపాటి సీతారామచంద్రవరప్రసాద మూర్తిరాజు గారి తండ్రి బాపిరాజుగారి అన్న పేరు కూడా మూర్తిరాజే. **గ్రామ స్వరూపం :** చిననిండ్రకొలను గ్రామం ఖండవల్లి మొఖాసాలోని ఒక గ్రామం. భీమవరం తాలూకా. అప్పటికి కృష్ణాజిల్లాలోనే ఈ తాలూకా ఉండేది. జిల్లా కేంద్రం మచిలీపట్నం. ఆ రోజుల్లో బందరు వెళ్ళడానికే రెండు మూడు రోజులు పట్టేది. పడవలలోనూ ఎడ్ల బండి మీద అంచెలంచెలుగా ప్రయాణం చేయవలసి వచ్చేది.

కాలక్రమంలో బాపిరాజుగారు అప్ ల్యాండ్ నల్లమాదు ప్రాంతంలో కొన్ని భూములు సంపాదించారు. జంగారెడ్డిగూడెం సమీపంలోని రెడ్డి గణపవరం, ములగలంపల్లి గ్రామాల ప్రాంతాలలో కూడా భూములు ఏర్పడ్డాయి. వీటిని కేవలం పశువుల మేత నిమిత్తం కొన్నారు. కొన్ని సారవంతమైన భూముల్లో కొద్దిపాటి వ్యవసాయం చేసేవారు.
బాపిరాజుగారికి ఉన్నన్ని పశువులు ఆ ఇరుగుపొరుగు ప్రాంతాలలో మరెవరికీ ఉండేవి కావు. అందరూ ఆయనను "వెయ్యి ఆవుల రాజుగారు"గా చెప్పుకునేవారు. వ్యవసాయంలో మేటి అయిన బాపిరాజురారికి పశుశాస్త్రం, అశ్వశాస్త్రం బాగా తెలుసు. 5వ తరగతి వరకు చదువుకున్నప్పటికీ, రామాయణం, భారతం, భాగవతం గ్రంథాలను, పురాణాలను చదివేవారు. సంస్కృతం పంచకావ్యాలు చదివారు. ముఖ్యంగా సాటి ప్రజలను అర్థం చేసుకునేవారు. తీరిక వేళల్లో గ్రామంలోని వారు వచ్చి సలహాలు అడిగేవారు, సంప్రదింపులు జరిపేవారు. అన్న మూర్తిరాజుగారి నిర్యాణం తవాత వ్యవసాయం, ఇంటి వ్యవహారాలు అన్నీ తానే చూసుకునేవారు.

ఆ రోజున ఎటువైపు వెళ్ళాలన్నా రహదారులు లేవు. పడవలలో ప్రయాణం చేయాలి లేద కాలి నడకన వెళ్ళవలసి వచ్చేది. కొత్తాగా రైలు మార్గం ఏర్పడింది. బాపిరాజుగారు చెన్నపట్టణం వెళ్ళివస్తే అదొక వింతకింద చెప్పుకునేవారు. ఉంగుటూరు చుట్టూ దట్టమైన అడవి, ఎన్నెన్నో వన్యమృగాలు ఉండేవి. అక్కడినుండి అడవి పందులు రాత్రివేళల్లో గ్రామంలోకి చొరబడేవి. క్షత్రియులు వాటిని వేటాడేవారు. వైశ్యులు కూడా కొంతమంది క్షత్రియులతో పాటు వేటలో పాల్గొంటూ వుండేవారు. **ఉమ్మడికుటుంబం విచ్ఛిన్నం :** గ్రామంలోని పత్సమట్ల చినవెంకట్రాజు గారి అన్న సత్తిరాజు అకస్మాత్తుగా మరణించారు. అన్నగారి ఆస్తి ఉమ్మడి ఆస్తి అయినా చినవెంకట్రాజుకు రాకుండా చేయాలని వూరి పెద్దలు కొంతమంది ప్రయత్నాలు చేశారు. ఈ యత్నాన్ని బాపిరాజుగారు వ్యతిరేకించారు. గ్రామంలో చీలికలు ఏర్పడ్డాయి. కొంతకాలనికే బాపిరాజుగారికి, అన్న మూర్తిరాజుగారి కుమారుడు సుబ్బరాజుగారికి ఆస్తుల పంపకాలు జరుగలలసి వచ్చింది. ఆ సంవత్సరం1929 లో బాపిరాజుగారు పండించిన 14వేల బస్తాల ధాన్యం నారాయణపురంలో కొత్తగా కట్టించిన ధాన్యపు కొట్లాలలో నిలవ చేశారు. అప్పటి బస్తాధర ఏడురూపాయలు. ఆ ధాన్యం అమ్మరాదని సుబ్బరాజుగారు అడ్డుపడ్డారు. ఆయనకు పత్సమట్ల కుటుంబీకులు మద్దతుగా నిలబడ్డారు. ఈ వివాదం వల్ల బస్తా ఆరురూపాయలకే అమ్మవలసి వచ్చింది. మూర్తిరాజుగారు జీవించి వున్నప్పుడు పగలు ఎక్కువగా మండువాలో కూర్చుండేవారు. ఎవరితో అయినా అక్కడే కూర్చుని మాట్లాడేవారు. ఆయన ఉపయోగించే ఇనుపపెట్టెను అన్నగారి మీద గౌరవంతో ఆయన మణించిన తరువాత కూడా బాపిరాజుగారు తెరిచి చూడలేదు. ఉమ్మడి ఆస్తి అయినప్పటికీ, అ పెట్టెలో ఉన్న ఇరవై వేలరూపాయల సొమ్మును, కుటుంబ సంబంధ రికార్డులను మూర్తిరాజుగారి కుమారుడు సుబ్బరాజుగారు తన మద్దతుదారుల ప్రోద్బలంతో తెరిచి స్వంతం చేసుకున్నారు.

అన్నదమ్ములు మూర్తిరాజుగారు, బాపిరాజుగారు మైనర్లుగా ఉండగా జమిందారులు యిజారా తాలూకు సొమ్ము వేలం వేయడానికి సిద్ధపడ్డారు. అప్పుడు వీరి ఆస్తులు మూర్తిరాజుగారి మామగారు యండగండి కలిదిండి భీమరాజు పేర, ఇతరుల పేర రాయడం జరిగింది. ఆయన తన మనుమడైన సుబ్బారాజుకు మొత్తం ఆస్తిని వీలునామాగా రాశారు. అప్పటికి ఆస్తి సుమారు 300 ఎకరాలు. ఈ రకంగా ఉమ్మడి ఆస్తిలో వాటా కోల్పోయిన బాపిరాజుగారు తర్వాతి కాలంలో తన శక్తి సామర్థ్యాలతో 3,600 ఎకరాలకు ఆస్తిని పెంచారు.

వీరి కుటుంబానికి పెన్మెత్స పెద్దిరాజుగారు ప్లీడరు. ఆయన మొత్తం ఆస్తిని ఇరువురు అన్నదమ్ములకు సమానంగా ఉండే విధంగా రాయించారు. మైనారిటీ తీరిన అన్నగారి కుమారుడు సుబ్బరాజు మద్దతు దారులు మొత్తం ఆస్తి ఆయనకే చెందాలని, చెరి సగం చేస్తూ రాయించడం మోసమని, దీనిని వ్యతిరేకించమని సలహా ఇచ్చారు. బాపిరాజుగారు తనను మోసం చేశారని, తన పినతండ్రి మీదనే అపనమ్మకం కలిగిన సుబ్బరాజుగారు పంపకాలు చేయమని ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ విధంగా ఉమ్మడి కుటుంబం చెదిరిపోయింది. బాపిరాజుగారు నిబ్బరంగా ఉంటూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలోనే నిమగ్నమై ఉన్నారు. ఇదీ నేపథ్యం. **జన్మస్థలం, బాల్యం :** మన చింతలపాటి సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజుగారి జననం, బాల్య విషేషాలు. మూర్తిరాజుగారు తల్లి సూరాయమ్మగారి స్వగ్రామం తణుకు తాలూకా సత్యవాడలో 1919వ సంవత్సరం డిసెంబరు 16వ తేదీన జన్మించారు. బాపిరాజు, సూరాయమ్మ దంపతులకు మూర్తిరాజుగారికి ముందు అయిదుగురు ఆడపిల్లలు పుట్టారు. ఇద్దరు బాలికలు చిన్నతనంలోనే మరణించారు. సూరాయమ్మగారు మగపిల్లలు పుట్టలేదని శ్రీరాముడిని వేడుకుంటూ పూజలు పునస్కారాలు చేసేవారు. ఆమె భద్రాచలం వెళ్ళి దేవుని దర్శించారు. ఆమె నిశ్చల భక్తి ప్రపత్తుల ఫలితంగా పుట్టినందున ఈయనకు సీతారామచంద్ర వరప్రసాద మూర్తిరాజు అని నామకరణం చేశారు. ముగ్గురు అక్కలూ ఈయనను ఎంతో అల్లరుముద్దుగా చూసుకునేవారు.

తల్లిగారు రాత్రింబవళ్ళు ఏదో ఒక పనిచేస్తూఉండేవారు. నిమిషం తీరిక ఉండేది కాదు. వేగుచుక్క పొడిచిన వేళ నుంచి తిరిగి రాత్రి పొద్దుపోయేంత వరకు పనిపాటలతోనే ఆమెకు గడిచిపోయేది. ఇంటికి వచ్చిన వారందరికీ వంటలు చేసి వడ్డించి భోజనాలు చేస్తే గాని పంపించేవారు కాదు. ఆమెకు విసుగు విరామం లేదు, అలసట లేదు. స్వయంగా మజ్జిగ చిలికేవారు. ఇంటిపనులలో మూర్తిరాజుగారి

మేనత్తలూ, ఇరుగుపొరుగువారూ సహాయపడూతుండేవారు. బ్రాహ్మణులు ఇంటికివస్తే వారికి స్వయంపాకానికి కావలసినవన్నీ ఆదరంతో ఇచ్చేవారు.

**నారాయణపురంలో బాల్యం :** మూర్తిరాజుగారి బాల్యం కొంతమేర సత్యవాడలోనే గడిచింది. ముందు చిననింద్రకొలను (పత్తేపురం) లో ఉండే వారు. తరువాత తండ్రిగారు నారాయణపురంలో ధాన్యపుకొట్లు కట్టించారు. పండిన ధాన్యాన్ని ఆ కొట్లలో భద్రపరిచేవారు. వర్షాకాలంలోనే నారాయణపురంలో ఉండేవారు.

నారాయణపురంలో వీరి ఇంటికి సమీపంలో గోదావరి ఏలూరు కాలువ పక్కనే పాకలు వేయించి, వాటిలో వివేకానంద మాధ్యమిక పాఠశాలను బాపిరాజుగారు తమ స్వంత యాజమాన్యంలో నిర్వహించేవారు. మూర్తిరాజుగారు ఆ పాఠశాలలోనే మాధ్యమిక విద్య పూర్తిచేసారు. ఎనిమిదవ తరగతి వరకు అక్కడే చదివారు.

బాపిరాజుగారు 1929లో నారాయణపురంలో వివేకానంద మిడిల్ స్కూల్ నెలకొల్పారు. పిల్లలు ఎవరూ చేరలేదు. ఊరూరు తిరిగి, అందరికీ ప్రచారం చేసి "మీ పిల్లలను చదివించండి, పుస్తకాలు ఇస్తాం, భోజనం పెడతాం" అని వాగ్దానం చేసారు. పాఠశాలను నిలబెట్టడానికి బాపిరాజుగారు చాలా శ్రమించారు. ప్రభుత్వ అనుమతిని కూడా తెప్పించారు. అందునిమిత్తం 40ఎకరాల భూమిని హామీ ఇవ్వవలసి వచ్చింది. ఇంత చేసినా చివరకు చదువుకునే పిల్లల సంఖ్య పెరగనే లేదు. ఆరు సంవత్సరాల పాటు స్కూలు నడిచింది. ఆ తరువాత నడువలేదు. ఆ రోజుల్లో ఎవరికీ విద్య పట్ల ఆసక్తి లేదు. చదువుకున్నవారు ఏ పని చేయడానికి ఇష్టపడరని, సోమరిపోతులయి పోతారని రైతులు భావించేవారు. **స్వాతంత్ర్యోద్యమ తొలిపరిచయం :** 1930లో దేశమంతటా ఉప్పు సత్యాగ్రహం జరిగింది. అప్పుడు మూర్తిరాజుగారి వయసు పదిసంవత్సరాలు. వివేకానంద్ మిడిల్ స్కూల్ లో చదువుతున్నారు. ఏప్రియల్ 6వ తేదీ చారిత్రాత్మకమైనది. ఆ రోజున గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం చేసారు. అదే విధంగా దేశమంతటా సత్యాగ్రహులు తమ సమీప సముద్రతీరాలలో చట్టవిరుద్ధంగా ఉప్పు తయారుచేసి, అరెస్ట్ అయ్యారు. 1930, మార్చి 31వ తేదీన పశ్చిమగోదావరి సత్యాగ్రహయోధులు సర్దార్ దండు నారాయణరాజు, ఆత్మకూరు గోవిందాచార్యులు ఏలూరు నుండి కాలినడకన మట్లపాలెం ఊరేగింపుగా బయల్దేరారు. ఖద్దరు దుస్తులతొ, తెల్ల టోపీలతో, చేతిలో త్రివర్ణపతాకంతో "వందేమాతరం", అనే నినాదంతో ఆకాశం చిల్లులు పడే విధంగా ఆవేశంతో జైకొడుతూ నారాయణపురం కాలువ గట్టు మీద నుంచి సత్యాగ్రహుల ఊరేగింపు ఏప్రిల్ 2వ తేదీకి చేరింది. అప్పుడు విద్యార్థులందరూ జేజేలు చేస్తూ ఊరేగింపును తనివితీరా చూశారు. వారిలో మూర్తిరాజు, వారి స్నేహితులు ఉన్నారు, వారందరూ ఊరేగింపును చూసి ఆకర్షితులయ్యారు. స్కూల్ లో లక్ష్మీపతి ప్రధానోపాధ్యాయులుగా, నరసిం హాచార్యులు మొదలైనవారు చాలా మంచి టీచర్లుగా ఉండేవారు. పాఠాలతోపాటు అనేక విషయాలు చెప్పేవారు. గాంధీ గురించి, ఆయన సిద్ధంతాల గురించి హృదయానికి హత్తుకునేలా చెప్పేవారు. వాస్తవానికి వారివల్ల దేశభక్తి అంటే ఏమిటో, ప్రజాసేవ అంటే ఏమిటొ మూర్తిరాజుకి తెలిసింది. ఉప్పు సత్యాగ్రహులు తమదారిన తాము ఊరేగింపుగా వెళ్ళిపొయారు. మూర్తిరాజు, ఈయనతో పాటు ఉన్న నడింపల్లి సోమరాజు, పెన్మెత్స సోమరాజు, నదింపల్లి విశ్వనాధరాజు మొదలైన ఐదుగురు కుర్రాళ్ళు కాలువ గట్టున కూర్చున్నారు. తమలో తాము మాట్లాడుకొని, జీవహింస చేయకూడదు, అబద్ధం ఆడకూడదు, మత్స్య, మాంసాలు తినకూడదు అని నిర్ణయించుకున్నారు. ఆనాటి నుంచి మాంసాహారం మానివేశారు. వీరు ఏడుగురు ఎక్కువ స్నేహంగా ఉండేవాళ్ళు కలిసి ఆడుకునేవాళ్ళు. అందరి వయసూ ఒకటే. నారాయణపురంలో మూర్తిరాజు చదువుకుంటున్న రోజులలో ఈయనలో జాతీయోద్యమం ఆకర్షించిన రెండు సంఘటనలు చిరస్మరణీయంగా నిలిచిపోయాయి. 1929లొ సంఘటన యింతకు ముందు చెప్పుకున్నాం. తిరిగి 1933లొ మహాత్మాగాంధీ ఆంధ్రప్రాంతంలో పర్యటించినప్పుడు వేలాదిమంది ప్రజలు చేబ్రోలు రైల్వేస్టేషన్ లో దర్శించినవారిలో ఈయనా ఉన్నారు. మొదటిసారి 13వ ఏట గాంధీగారిని చూడగా, రెండవసారి 14వ ఏట దర్శించడం జరిగింది. మిడిల్ స్కూల్ లో చదివే రోజులలోనే గాంధీ ప్రభావం మూర్తిరాజు మీద పడింది. తణుకు ఉన్నత పాఠశాలలో చేరిన తరువాత అనేక మంది రాజకీయనాయకుల సభలకు హాజరయ్యేవారు. బాబూ రాజేంద్రప్రసాద్, జయప్రకాశ్ నారాయణ తణుకు వ్చ్చినప్పుది టౌన్ హాల్ లో బహిరంగ సభలు జరిగాయి. వారి ఉపన్యాసాలు మూర్తిరాజుని ఎంతగానో ఆకట్టుకోగా స్నేగితులలో కలిసి విద్యార్థి కాంగ్రెస్ ను ఏర్పాటుచేసారు. ఈయనను అధ్యక్షుడుగా ఉండమన్నారు. కార్యదర్శికి బాధ్యత ఎక్కువ కాబట్టి ఈయన కార్యదర్శి పదవిని ఎంచుకున్నారు.ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్ను అధ్యక్షుడుగా చేశారు. విద్యార్థి కాంగ్రెస్ లోని వారంతా ఒకే తరగతిలోని విద్యార్థులు. బాట్లివాలా తాడేపల్లిగూడెం వచ్చినపుడు వీరందరూ తణుకు నుండి సైకిళ్ళమీద వెళ్ళారు. ఆయన మంచి వక్త. ఉద్రేకంతో మాట్లాడేవారు. బ్రిటిష్ వాళ్ళు కనిపిస్తే ఎక్కడికక్కడే చంపివేయాలని అనేవారు. పొట్టి నిక్కరు, పొట్టి చొక్కా ఇవే ఆయన దుస్తులు. మూర్తిరాజు ఆయన ఉపన్యాసానికి ఉత్తేజితులై ఖద్దరు దుస్తులు, ఖద్దరు టోపీ ఎల్లప్పుడు ధరించడమే కాకుండా విద్యర్థులందరినీ ఖద్దరు బట్టలు కట్టుకోమని ప్రోత్సహించారు. ఇంతలో మదరాసు ప్రెసిడెన్సీలో 1935 ఎన్నికలలో చక్రవర్తి రాజగోపాలచారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. అప్పుడు మూలుపూరి రంగయ్యగారు జిల్లా బోర్డు అధ్యక్షులుగా ఉన్నారు. రంగయ్య గారు, విద్యార్థి కాంగ్రెస్ అధ్యక్షుడు హరిశ్చంద్రప్రసాద్ ఇరువురూ కలిసి బెజవాడ గోపాలరెడ్డిని తణుకు రప్పించారు. మూర్తిరాజు చదువుకుంటున్న హైస్కూల్ లో సభ జరిగింది. అదపాదడపా జరిగే ఈ తరహా మీటింగ్లన్నిటికీ హాజరయ్యేవారు. చిట్టూరి వారందరూ జస్టిస్ పార్టీవారు, మూళ్ళపూడి హరిశ్చంద్రప్రశాద్ తండ్రి, మూర్తిరాజు కుటుంబం కాంగ్రెస్ వారు. కాంగ్రెస్ వారు మీటింగ్ లు పెట్టబోతే చిట్టూరివారు పెట్టనిచ్చేవారుకాదు. కొవ్వలి గోపాలరావు, పుసులూరి కోదండ రామయ్య (ప్లీడరు), పొత్రాప్రగడ శ్రీరామారావు (ప్లీడదు), ముదిగంటి జగ్గన్నా శాస్త్రి మొదలైన నాయక్కులు తణుకు లోని కోమల విలాస్ దగ్గర గాంధీబొమ్మ వద్ద సభలు జరిపేవారు. మూర్తిరాజు, స్నేహితులు కలసి మీటింగ్ ఏర్పాట్లు చేసేవారు. పెద్దలు మాట్లాడేవారు. వీరంతా కాంగ్రెస్ సానుభూతిపరులు. వీళ్ళు మీటింగ్ పెడితే జస్టిస్ పార్టీవారు స్టేజి ఎక్కి వీళ్ళందరిని తోసివేసేవారు. స్కూల్ లో ఏ మీటింగ్ జరిగినా మూర్తిరాజు స్నేహబృందం తోడ్పాటుతోనే జరిగిగేది. మూర్తిరాజు దృష్టి చదువు మీద కంటే రాజకీయాలమీదే ఎక్కువగా ఉండేది. చదువుపట్ల శ్రద్ధ ఉండేది కాదు. కొంచెంసేపు చదివితే తలనొప్పి గాని, నిద్రగాని వచ్చేది. ఆ రోజులలో రూపాయి విలువ చాలా ఎక్కువ. నెలకు ఏడురూపాయలు ఇస్తే మూడు పూటలా భోజనం పెట్టేవారు. మూర్తిరాజు అంత చిన్నతనంలో ఉన్నప్పుడు కూడా ఇబ్బందిలో ఉండే సహాధ్యాయులకు సాయం చేసేవారు. ఎంత ఖర్చు పెట్టినదీ ఎప్పుడూ

అకౌంట్ రాయలేదు. చిన్నప్పటినుంచీ అంతే. ఈరోజునా అంతే. తండ్రి బాపిరాజు ఈయనను చూడటానికి తణుకు వచ్చేవారు. ఈయన చేత ఎలాగైనా అకౌంట్ రాయించాలని పట్టుదలగా ఉండేవారు. ఈయనతో పాటు ఈయన మేనల్లుడు రామలింగరాజు ఉండేవాడు. డబ్బు ఆయన చేతికి ఇచ్చేవారు. ఆయనను అకౌంట్ రాయమనేవారు. మూర్తిరాజు మాత్రం రాయరు. తండ్రిగారు ఎంత చెప్పినా అకౌంట్ రాయడం అబ్బలేదు. ఉన్నతవరకు లెక్కలేకుండా ఇచ్చివేయడమే అలవాటయింది. ఒకసారి హైస్కూల్ లో మూర్తిరాజు సాటివిద్యార్థులతో నాటకం వేయించారు. నటించడం అంటే ఈయనకు ఎంతో ఇష్టం. నటన నటన మాత్రమే కాదు, లలిత కళలన్నా ఇష్టమే. చాలా నేర్చుకోవాలని అనుకునే వారేగాని కాలం అనుకూలించలేదు. ఈనాటికీ 90 సంవత్సరాల వయసు దాటినా నేర్చుకోవాలనే కాంక్ష పోలేదు. మూర్తిరాజు చదువుతున్న రోజులలో ఒక సంఘటన జరిగింది. అడపా నారాయణకు సైకిల్ షాపు, బట్టలకొట్టు ఉండేది. ఒక రోజున నారాయణపురంలోకి విదేశీ ఇంగ్లీష్ ఫ్యాషన్ అయిన బట్టలు అమ్మకానికి వచ్చాయి. అవి బాగున్నాయని నాలుగు రకాల దుస్తులు ఎంచుకొని తెచ్చుకున్నారు. ఆ బట్టలలో ఒక జత తొడుక్కుని, ఇంటి బయటకు వస్తుంటే అది తండ్రిగారి కటబడింది ఆయన తన పక్కనున్నవారితో "మా వాడు రంగుల బట్టలు కట్టుకున్నాడు." అని అంటున్నారు. అది మూర్తిరాజు విని వెంటనే ఇంట్లోకి వెళ్ళి మామూలు దుస్తులు వేసుకున్నారు. ఈయన సాధారణంగా తండ్రిగారి ఎదుట పడేవారుకాదు. తండ్రిగారు ఏమంటారో అని. ఆయన అభిమతం తెలుసుకొని అమలు జరపడం పిల్లల ఆనవాయితీగా ఉండేది. తండ్రిగారు తీరిక సమయాలలో నలుగురితో కూర్చుని మాట్లాడ్డం, అప్పుడప్పుడు భగవతం, రామాయణం వంటి పురాణాలు చదివి, అర్థం చెప్పడంతో కాలక్షేపం చేసేవారు. ఆయన ఎప్పుడూ సత్యమే మాట్లాడేవారు. ఎవరిని 'ఒరేయి ' అనకూడదు. మర్యాదగా మాట్లాడాలని చెప్పేవారు. మూర్తిరాజు చదువుకునే రోజులలో ఒకసారి కమ్మవారి ఇంటిలో అప్పసాని అచ్చూతరామయ్య, అప్పసాని సుబ్బారావులతో కలసి భోజనం చేసారు. ఇంది తెలిసి ఊరిలోని పెద్దలు ఈయన తండ్రిగారికి ఫిర్యాదు చేశారు. తండ్రిగారు ఈయనను మందలిస్తూ, ఇంకెప్పుడూ ఇలా చేయవద్దని అన్నారు. ఆ రోజులలో రాజులు ఎక్కడికైనా వెళ్ళి నప్పుడు బ్రాహ్మణులు, క్షత్రియులు ఇళ్ళలో తప్ప ఎక్కడా భోజనం చేసేవారు కాదు. తిన్న ఆకును వారే తీసివేసేవారు. ఇప్పటి రోజులలో ఆ మర్యాదలు ఏమీలేవు. ఆనాడు పెద్దవారు ఏమి చేస్తే దాన్ని చేయడమే తప్ప "చేయను" అని పిల్లలు అనేవారు కారు. మూర్తిరాజు తణుకులో 1934 నుండి 1939 వరకు విద్యాభ్యాసం చేసారు. 1939 మార్చి నెలలో స్కూలు ఫైనల్ పరీక్ష జరగగా, అందులో ఫెయిలయ్యారు. దానితో చదువు మాని స్వగ్రామానికి తిరిగివెళ్ళారు. ఆతర్వాత చదువు కొనసాగించడానికి ప్రయత్నించలేదు. ఈయన తండ్రిగారికి మాత్రం మూర్తిరాజు బాగా చదువుకోవాలనే అభిలాష ఉండేది. ట్యూషన్ ఏర్పాటు చేశారు. కాని, ట్యూషన్ కు వెళ్ళడంలో ఈయన అశ్రద్ధ చేసేవారు. చదవడానికి మనస్కరించేది కాదు, ఆసక్తి అంతా రాజకీయాలలో ఉండేది. తణుకు నుండి తిరిగి వచ్చిన తర్వాత గుర్రపుస్వారీ నేర్చుకున్నారు. నేర్చుకొనక తప్పని పరిస్థితి. ఆ రోజుల్లో రోడ్డు లేవు. కాలువగట్టు దారులూ, పుంతలూ ఉండేవి. నారాయణపురం నుంచి పత్తేపురం రావటానికి మార్గం లేదు. వర్షాకాలంలో కయ్యలు బాగా లోతుగా వుండేవి. గుర్రం కూడా ఎంతో కష్టపడి నడిచేది. అందుకే వర్షాకాలం పూర్తయ్యేవరుకు కుటుంబం అంతా నారాయణపురంలోనే మకాం ఉండేవారు. మూర్తిరాజు తండ్రి చాలా శక్తిమంతులు. పట్టుదల గలవారు. ఆయన ఏది చెబితే అది జరగాలి. ఆయన చదువులకు ఉపాధ్యాయులను ఇంటికి పిలిపించి వారి చేత పిల్లలకు చెప్పించేవారు. అక్షరాలు గుండ్రంగా రాయాలని చెప్పేవారు. చుట్టుప్రక్కల ఊళ్ళలో ఎవరైనా గొడవలు పడితే ఆ తగవులు ఆయనే తీర్చేవారు. మూర్తిరాజుగారు కూడా కొంతకాలం అలాగే చేశారు. తండ్రి బాపిరాజు చాలా పలుకుబడి గలవారు. 1936లో లోకల్ బోర్డులు వచ్చాయి. అప్పుడు జటిస్ పార్టీకి బలం ఉండేది. సర్ కూర్మా వెంకటరెడ్డినాయుడు గవర్నరు అయ్యారు. బడేటి వెంకట్రామయ్యనాయుడు, పెన్మెత్స పెద్దిరాజు జిల్లాలోని పెద్ద నాయకులు. బాపిరాజు తాలూకా బోర్డు సభ్యులుగా ఉండేవారు. బోర్డు మీటింగ్ కు వచ్చిన సభ్యులకు ప్రయాణపు ఖర్చులు ఇచ్చే పద్ధతిని మనం మానుకొందామని ఆయన మీటింగ్ లో తీర్మానం ప్రవేశపెడితే సభ్యులు అంగీకరించలేదు. ఆయన వెంటనే తన సభ్యత్వానికి రాజీనామా చేశారు.

ప్రజాసేవకే అంకితం: బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన మూర్తిరాజు తన జీవితమంతా ప్రజాసేవకే అంకితం చేశారు. చిన్నతనంలోనే మహాత్మాగాంధీ ప్రభావం ఆయనపై పడింది. చివరి వరకు ఆయన నిజమైన గాంధేయవాదిగానే ఉన్నారు. మహాత్మాగాంధీ దేశ పర్యటనలో భాగంగా 1929లో జిల్లాకు వచ్చినప్పుడు చేబ్రోలు రైల్వేస్టేషనులో ఆయనను చూశారు. అప్పటి నుంచి గాంధీ మార్గంలోనే నడిచారు. గాంధేయవాదిగా ముద్ర వేసుకొని సత్యం, అహింస, స్వదేశీ విధానాలను తాను ఆచరించడమే కాకుండా జిల్లా వ్యాప్తంగా వాటికి విశేష ప్రచారం కల్పించారు. మాంసాహారానికి దూరంగా ఉన్నారు. చిన్నతనం నుంచే ఖద్దరు వస్త్రాలను ధరించడం మొదలు పెట్టారు. తన పక్క గ్రామమైన పెదనింద్రకొలనులో పార్లమెంటు నమూనాలో గాంధీభవనం నిర్మించి ప్రజల స్మృతిపథం నుంచి మహాత్ముని చెరిగిపోకుండా చేశారు. సర్వోదయ ఉద్యమానికి ఊపిరులూదారు. 1955లో వినోభాబావే భూదానోద్యమంలో భాగంగా జిల్లాకు వచ్చినప్పుడు 100 ఎకరాల భూమిని దానం చేశారు. 1961లో ఉంగుటూరు మండలం నాచుగుంటలో అఖిల భారత సర్వోదయ సమ్మేళనం నిర్వహించారు. విద్యారంగంపై తిరుగులేని ముద్ర: విద్యారంగంలో మూర్తిరాజు తనదైన ముద్ర వేశారు. భీమవరం, ఏలూరు నగరాలకే పరిమితమైన విద్యను గ్రామీణ ప్రాంతాలకు తీసుకొచ్చిన ఘనత ఆయనదే. తాను ఎస్ఎస్ఎల్సీ వరకు చదివినా చదువు విలువ గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యావంతులను చేయాలనే తపన పడేవారు. బాపిరాజు ధర్మసంస్థ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేశారు. వాటన్నింటికి దేశ నాయకుల పేర్లు పెట్టారు. కుటుంబంలో మహిళ చదువుకుంటే ఆ ఇల్లంతా విద్యావంతులవుతారనేది ఆయన దృఢ విశ్వాసం. అందుకోసం ఆయన జీవితాంతం కృషి చేశారు. కళల్ని సాహిత్యాన్ని ప్రేమించే మూర్తిరాజు కళాకారులకు ఎందరికో ఉపాధి చూపించారు. భూరి విరాళాలిచ్చి అభినవ భోజుడిగా పేరుపొందారు.. నేడు సినీరంగంలో ప్రముఖ హాస్య నటునిగా కొనసాగుతున్న ఎంఎస్ నారాయణ, పురాణ వ్యాఖ్యాత మైలవరపు శ్రీనివాసరావు ఆయన నెలకొల్పిన పాఠశాలల విద్యార్థులే. ప్రముఖ రచయిత, నటులు పరుచూరి గోపాలకృష్ణ ఆయన స్థాపించిన కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. మాజీ మంత్రులు దండు శివరామరాజు, మరో మాజీ మంత్రి కంతేటి సత్యనారాయణరాజులు ఆయన శిష్యులే.

రాజకీయాల్లో ప్రవేశించి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1952 నుంచి 1982 వరకు తాడేపల్లిగూడెం, ఉంగుటూరు, పెంటపాడు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి గెలుపొందారు. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు.

ఆంధ్రప్రభ

# ఘనంగా మూర్తి రాజు జయంతి వేడుకలు

గణపవరం డిసెంబరు 16 ప్రభ న్యూస్: విద్యా రంగానికి ఎనలేని కృషిచేసిన చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి

## మూర్తిరాజు జయంతి

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** విద్యాదాత, మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు జయంతిని నారాయణపురంలోని శ్రీ అరవింద శత జయంతి, మహాత్మాగాంధీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో వేర్వేరుగా శనివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు నివాళులు అర్పించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ టీకే విశ్వేశ్వరరావు, బీవీ శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**గణపవరం, న్యూస్‌టుడే:** విద్యాదాత, స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపాటి వర ప్రసాద మూర్తిరాజు జయంతి వేడుకల్ని గణపవరంలో ఆయన పేరుతో ఉన్న ప్రభుత్వ డిగ్రీ



గణపవరం: విగ్రహానికి పూలమాల వేస్తున్న కళాశాల

కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహిం అందరూ చదువుకోవాలన్న ఆకాంక్షతోనే ఆస్తులను దానం చేసి 118 పాఠశాలలు, లలను స్థాపించిన మహోన్నత వ్యక్తి రాజు అని వక్తలు కొనియాడారు. ఈ ర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలల నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ పి.నిర మారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

DEPARTMENT OF MATHS

# NATIONAL MATHEMATICS DAY ON THE OCCASION OF SIR SRINIVASA RAMANUJAN

On the occasion of " National Mathematics Day" marking the birth anniversary of Srinivasa Ramanujan- A self Taught Mathematical Genius, the department of Mathematics conducted a series of events in the college. On 16.12.23 a puzzle solving completion was conducted and 92 students participated in the competition. On 21.12.23 maths mehandi competition was conducted and 9 students participated. On 22.12.23, in the morning session 64 students attended the national webinar conducted by Dept. Of Mathematics, GDC, Elur and got participation certificates and students also participated in online quiz conducted by the Dept. Of Mathematics, Adikavi Nannaya University, Rajamahendravaram.

In the afternoon session a meeting was conducted chaired by Dr. T. AKKIRAJU, IQAC Coordinator and distributed prizes to all the event winners.On the occasion of " National Mathematics Day" marking the birth anniversary of SRINIVASA Ramanujan_ A self Taught Mathematical Genius, the department of Mathematics conducted a series of events in the college. On 16.12.23 a puzzle solving completion was conducted and 92 students participated in the competition. On 21.12.23 maths mehandi competition was conducted and 9 students participated. On 22.12.23, in the morning session 64 students attended the national webinar conducted by Dept. Of Mathematics, GDC, Elur and got participation certificates and students also participated in online Quiz conducted by the Dept. Of Mathematics, Adikavi Nannaya University, Rajamahendravaram.

In the afternoon session a meeting was conducted chaired by Dr. T. AKKIRAJU, IQAC Coordinator and distributed prizes to all the event winners.







GPS Map
Camera Lite
PF39+X2F, Ganapavaram, Jagannadhapuram, Andhra Pradesh 534198, India
Latitude
16.7051274°
Longitude
81.4689215°
Local 03:47:29 PM
GMT 10:17:29 AM
Altitude 8 meters
Friday, 22.12.2023


GPS Map
Camera Lite
PF38+RCG S CH V P M R Degree College, Ganapavaram, Jagannadhapuram, Andhra Pradesh 534198, India
Latitude
16.70452418°
Longitude
81.46646963°
Local 03:46:54 PM
GMT 10:16:54 AM
Altitude 5 meters
Thursday, 21.12.2023



# DEPARTMENT OF PHYSICS

**NAAC Peer team members visited the department of physics on 14.12.2023 as part of 3rd Cycle Accreditation. The Peer team members visited the Physics laboratory and interacted with the students. Students presented a live demonstration of science projects like Wireless power transfer system, Solar cell, Melde's experiment, Newton's rings, Wedge method etc. Verification of NAAC documentation is also done.**






**Date:** 14-12-2023

**Activity:** NAAC Peer team Visit

NAAC Peer team visited the department, verified the records and interacted with the students. Mr.S.M.D Srinivas, III B.Sc(BZC) explained the project on Acid Rains- Cause,effects and prevention prepared by III BSc students.






**Activity 1: PL/SQL Concepts**

**Activity I**

1) Group Discussion on Student for II B. Sc on 04-12-2023

Topic: **PL/SQL Concepts**

Students are divided in to four groups and Participated in a Group Discussion Regarding Explanation on a Given Topic is PL/SQL Concepts Students Understand The PL/SQL Concepts






**Activity 2: PHP Forms concepts**

**Activity II**

Quiz participated for III B.Sc students on **12-12-2023**

. Topic : **PHP Forms concepts**

Students are able to Quiz participated the topics in **PHP Forms concepts**






**Activity 3: Basic HTML Concepts**

**Activity III**

3) Student Seminar for III B. Sc on 16 -12-2023

Topic: **Basic HTML Concepts**

Two Students Participated in a Seminar Regarding Explanation on a Given Topic Is **HTML Concepts** Students Understand The **Basic HTML Concepts**






# DEPARTMENT OF BOTANY-

## DECEMBER ACTIVITIES

**NAAC PEER TEAM VISIT - 13.12.2023**

NAAC Peer Team visit of the institution for Cycle 3 Accreditation is completed on 14.12.2023 & 15.12.2023. Chairperson Dr. Tarun Pratap Singh, Member Coordinator Dr. Asha Ram Tripathi and Member Dr.Jayanthi Suresh Bhai Chaudari visited the Department of Botany,interacted with students and have given valuable suggestions. BSC BZC III year students S.Alekhya,T.Mounika, N.Sai Swarupa, P.Krishna Kavya were involved in the preparation of Mushroom Cultivation Unit Model.





# DEPARTMENT OF ZOOLOGY-

## DECEMBER ACTIVITIES

### NAAC PEER TEAM VISIT - 13.12.2023

NAAC Peer Team visit of the institution for Cycle 3 Accreditation is completed on 14.12.2023 & 15.12.2023. Chairperson Dr. Tarun Pratap Singh, Member Coordinator Dr. Asha Ram Tripathi and Member Dr.Jayanthi Suresh Bhai Chaudari visited Department of Zoology, observedvarious specimens available and also interacted with the students.

BSC BZC III yearstudnets, M. Trinadh, R.Sumathi,Teja Harshini actively interatced aith the peer team as they expalined about the Integrated farming model.





S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM

DEPARTMENT OF COMMERCE

# National Consumer Rights Day 24.12.2023

On the occasion of "National Consumer Rights Day," the Department of Commerce conducted essay writing and elocution events in the college on 23.12.23. Sixty-five students participated in both competitions. In order to raise awareness about the Consumer Act of 2019 among all students, an afternoon session meeting was chaired by Vice Principal Sri P. Madhuraju, Dr. T. Akkiraju (IQAC Coordinator), Dr. G. Venkata Rao, Sri. P. Bhaskar Rao, Smt. B. Rani Durga, Smt. P. Balamanikanta, Sri. S .Venkanna Babu and all teaching staff. During the meeting, prizes were distributed to all the event winners.












**National Consumer Rights Day 24.12.2023**

**State Level Online Quiz Conducted By The Department Of Commerce, GDC, Eluru, And Received Participation Certificates. Students Also Participated In An Online Quiz Conducted By The Department Of Commerce, Adikavi Nannaya University, And Rajamahendravaram. In The Afternoon Session, A Meeting Was Conducted, Chaired By Chaired by Principal Dr P .Nirmala kumari vice Principal Sri P. Madhuraju, Dr. T. Akkiraju (IQAC Coordinator), Dr. G. Venkata Rao, Sri. P. Bhaskar Rao, Smt. B. Rani Durga, Smt. P. Balamanikanta, Sri. S .Venkanna Babu and All Teaching Staff. .**





# CERTIFICATE

OF APPRECIATION

This certificate is proudly presented to

*Pallavi*

B com(Computer applications), SCHVPMR govt Degree college ganapavaram has Participated in the **Consumer Protection Act Quiz** on the occasion of **Consumer Protection Act**, Organized by the Department of **Commerce** of the College on Dec 24, 2023.

B. Ravi Durga

Signature of the Organizer

Signature of the Principal

Made for free with Certify'em




**Activity-1:**

Keeping in view the lack of attendance of the students, the computer applications department organized a parent's meeting in the principal chamber.








**Activity-2:**

CONDUCTED ONLINE QUIZ FOR II BCOM(CA) STUDENTS















**Activity-3:**


Cleaning of Computer Lab by IBom(Hons) Students









**Activity-4:**

Honourable Prime Minister addressing the students as various aspects like environment sustainability, social development and economic progress etc. Vikas Bharath@2047.












# Department of Economics

## SCHVPMR GOVT. DEGREE COLLEGE, GANAPAVARAM

## Activities for the month of December 2023


❖ **CID Session 16 on 30.12.2023**

Organized session 14 of CID (Current Issue- Dig and Discuss, one of the departmental best practices) on the topic **"VIKSIT BHARAT 2047 - Components and Challenges"** with a view to aware students on the topic and motivate students to think on our economy's problems and opportunities as a main stakeholder. Students prepared the write up on the components of VIKSIT BHARAT and discussed the concept well. They realized the importance of youth to realize the demographic dividend of India which is a buzz concept now worldwide. Seven students participated in the session.









S Ch V P M R GOVERNMENT DEGREE COLLEGE. GANAPAVARAM


# NATIONAL SERVICE SCHEME UNIT-I (NSS)

## WORLD AIDS DAY REPORT 01.12.2023

This year's theme for World AIDS Day is "World AIDS Day 35: Remember and Commit." This annual event serves as a reminder of the global struggle to end HIV-related stigma, an opportunity to honor those we have lost, and a rallying cry to commit to working toward a day when HIV is no longer a public health threat.

In this connection S.Ch. VPMR Government Degree College Ganapavaram NSS units 1&2 and the Department of Social Work (includes all the departments) in Association with Primary Health Centre Ganapavaram organised World AIDS Day Program and started rally from the college.The principal Dr P Nirmala Kumari has started the rally from the college to the PHC. Medical officer Praveen and Hospital staff students and our college students given slogans on HIV/ AIDS and aware the people on the road and shops. The Students framed the logo of HIV with **Manava haram** in front of the PHC on the road. All the teaching staff and non teaching staff students and PHC Medical Officer, staff and students participated in this program.




GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702312°
Long 81.46234°
01/12/23 11:19 AM GMT +05:30
Google




GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702312°
Long 81.46234°
01/12/23 11:19 AM GMT +05:30
Google



GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702309°
Long 81.462233°
01/12/23 11:17 AM GMT +05:30
Google


GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
PF37+582, Ganapavaram, Jagannadhapuram, Andhra Pradesh 534198, India
Lat 16.702798°
Long 81.463278°
01/12/23 11:09 AM GMT +05:30
Google


GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702312°
Long 81.46234°
01/12/23 11:20 AM GMT +05:30
Google


NATIONAL SERVICE SCHEME UNIT-I (NSS)


GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
Panchayati Complex Shop no. 4, Alluri Vari Street, Ganapavaram, Andhra Pradesh
534198, India
Lat 16.702441°
Long 81.462624°
01/12/23 11:10 AM GMT +05:30
Google


GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702345°
Long 81.46225°
01/12/23 11:12 AM GMT +05:30
Google


GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
West Godavari, SH-112, Ganapavaram Pippara Road, Ganapavaram Main Road,
Ganapavaram, Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.702326°
Long 81.462353°
01/12/23 11:12 AM GMT +05:30
Google


AQUA LABO
GPS Map Camera
Ganapavaram, Andhra Pradesh, India
# P.V COMPLEX , Ist FLOOR, Ganapavaram - Pippara Rd, opposite LIBRARY,
Ganapavaram, Andhra Pradesh 534198, India
Lat 16.703101°
Long 81.463916°
01/12/23 11:08 AM GMT +05:30
Google

# CAREER GUIDANCE CELL

Career guidance cell coordinator Dr.G.venkataramana has met with our college old students who joined in Yogi Vemana University Kadapa R.David Raju M.Sc Chemistry ,G.Gollamma M.Sc Zoology Ch.yashika M.Sc Zoology  and council them







## 5. Alumni Corner

## 6. Sports and Cultural Corner

## 7. Research and Capacity Building Programmes

## (MoUs, Trainings organized by the Institution, HVPE Activities)

## 8. Upcoming Events

**1.sankranthi sambaralu**
**2.Republic Day**
**3.National Voters Day**

## 9. Any other Important and Relevant Information related to The Institution like Donations by Philanthropists, Community etc.

## 10. Press Clippings.

విశాలాంధ్ర

### 14న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బృందం రాక

**విశాలాంధ్ర - గణపవరం:** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఈనెల 14,15 తేదీల్లో నాక్ పీర్ కమిటీ సందర్శనకు వస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కమిటీ సందర్శనకు వస్తున్న కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ తరుణ్ ప్రశాంత్ సింగ్, నెంబర్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆశా రామ్ త్రిపాఠీ, మెంబర్ గా ఉన్న డాక్టర్ జయంతి సురేష్ బాయ్ చౌదరి ఈ బృందం కాలేజీ సందర్శనకు వస్తున్నారని ఆమె తెలిపారు.



Date: 14/12/2023, Edition: 100(West Godavari), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

ఆంధ్రప్రభ

OFF ON HD

### డిగ్రీ కళాశాలకు నాక్ కమిటి

**గణపవరం డిసెంబర్ 13 ప్రభా న్యూస్:** ఈనెల 14 15వ తేదీలలో స్థానిక శ్రీ చింతలపాటి వర ప్రసాదం మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ కమిటీ సందర్శించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. ఈ కమిటీ లో డాక్టర్ తరుణ్ ప్రతాప్ సింగ్ చైర్ పర్సన్, డాక్టర్ ఆశారాం త్రిపాటి మెంబరు, కోఆర్డినేటర్ మరియు డాక్టర్ జయంతి సురేష్ బాయ్ చౌదరి మెంబర్ గా ఉన్నారని ప్రిన్సిపల్ తెలిపారు.

విశాలాంధ్ర

# నాక్ బృందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**విశాలాంధ్ర - గణపవరం :** గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ (నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ సెల్) బెంగళూరు బృందం వారు సందర్శించారు. పీర్ కమిటీలో డాక్టర్ తరుణ్ ప్రతాప్ సింగ్ చైర్మన్, డాక్టర్ ఆశారాం త్రిపాఠి మెంబర్ కో ఆర్డినేటర్, డాక్టర్ జయంతి సురేష్ భాయ్ చౌదరి మెంబర్ గా ఉన్నారు. మొదట కళాశాలకు సంబంధించిన విషయాలన్నిటిపై సమగ్రంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నాక్ బృందం వారికి వివరించారు. తర్వాత ఫిజిక్స్, కెమిస్ట్రీ,ఎకనామిక్స్, కామర్స్, హిస్టరీ, కంప్యూటర్ అప్లికేషన్స్, బోటనీ, డిపార్ట్మెంట్స్, తమతమ డిపార్ట్మెంట్ గురించి ప్రజెంటేషన్ ఇచ్చారు. నాక్ బృందం వారు కళాశాలలో ఉన్న అన్ని డిపార్ట్మెంట్లను,లైబ్రరీ, ప్లేస్మెంట్ సెల్ జె కే సి సెల్, జిమ్నాజియం క్యాంటీన్, లాబ్స్, సెల్స్, క్లబ్స్ లను పరిశీలించి, కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా. సిహెచ్ కృష్ణతో నాక్ బృందం సమావేశమైంది 15వ తేదీ కూడా కళాశాలలో నాక్ బృందం పర్యటిస్తుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆలంనీ సభ్యులు సిపిడిసి మెంబర్స్ పాల్గొన్నారు.



Date: 15/12/2023, Edition: 100(West Godavari), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

# గణపవరం కళాశాల సందర్శన



కళాశాలలో న్యాక్ బృందం

**గణపవరం, న్యూస్‌టుడే:** గణపవరంలోని శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్(నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ సెల్) బృందం గురువారం సందర్శించింది. ఈ బృంద ఛైర్మన్ తరుణ్ ప్రతాప్‌సింగ్, మెంబర్ కోఆర్డినేటర్ ఆశారాం త్రిపాఠి, మెంబర్‌గా జయంతి సురేష్‌భాయ్ చౌదరిలు కళాశాలలోని అన్ని విభాగాలు, గ్రంథాలయం, జిమ్నాజియం, క్యాంటిన్, ల్యాబ్, క్లబ్‌లను పరిశీలించి ఆయా విభాగాల అధ్యాపకులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. భరతనాట్యం, కోలాటం, జానపద నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులు ప్రదర్శించారు. కళాశాలకు సంబంధించిన విషయాలను ప్రిన్సిపల్ పి.నిర్మలాకుమారి బృంద సభ్యులకు వివరించారు.

:paper.andhrajyothy.com + 45

ABN ఆంధ్రజ్యోతి

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాక్ బృందం పర్యటన



గణపవరం ప్రభుత్వ కళాశాలలో సమీక్షిస్తున్న నాక్ బృందం

గణపవరం, డిసెంబరు 14: చింతలపాటి మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను బెంగళూరుకు చెందిన నాక్ బృందం గురువారం సందర్శించింది. బృందం ఛైర్మన్ డాక్టర్ తరుణ్ ప్రతాప్‌సింగ్, కో-ఆర్డినేటర్ ఆశారామ్ త్రిపాఠి, సభ్యుడు డాక్టర్ జయంతి సురేష్, బాయ్ చౌదరి ఉన్నారు. తొలుత కళాశాల అభివృద్ధిని ప్రిన్సిపాల్ డాక్టర్ నిర్మలకుమారి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నాక్ బృందానికి వివరించారు. లైబ్రరీ, ల్యాబ్ తదితర సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యా రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్.కృష్ణతో సమావేశమయ్యారు. కళాశాల అభివృద్ధి కమిటీ, సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించారు.

. పీవీ నరసింహారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మార్కెటింగు, గిడ్డంగులు, దేవాదాయ శాఖ మంత్రిగా పనిచేశారు. ప్రోటెం స్పీకరుగా కూడా పనిచేశారు.

ఆంధ్రప్రభ

# ఘనంగా మూర్తి రాజు జయంతి వేడుకలు

గణపవరం డిసెంబరు 16 ప్రభ న్యూస్: విద్యా రంగానికి ఎనలేని కృషిచేసిన చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి

## మూర్తిరాజు జయంతి

**ఉంగుటూరు, న్యూస్‌టుడే:** విద్యాదాత, మాజీ మంత్రి చింతలపాటి వరప్రసాదమూర్తి రాజు జయంతిని నారాయణపురంలోని శ్రీ అరవింద శత జయంతి, మహాత్మాగాంధీ ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో వేర్వేరుగా శనివారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు నివాళులు అర్పించారు. ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ టీకే విశ్వేశ్వరరావు, బీవీ శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆది రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**గణపవరం, న్యూస్‌టుడే:** విద్యాదాత, స్వాతంత్ర్య సమరయోధుడు చింతలపాటి వర ప్రసాద మూర్తిరాజు జయంతి వేడుకల్ని గణపవరంలో ఆయన పేరుతో ఉన్న ప్రభుత్వ డిగ్రీ



గణపవరం: విగ్రహానికి పూలమాల వేస్తున్న కళాశాల

కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహిం అందరూ చదువుకోవాలన్న ఆకాంక్షతోనే ఆస్తులను దానం చేసి 118 పాఠశాలలు, లలను స్థాపించిన మహోన్నత వ్యక్తి రాజు అని వక్తలు కొనియాడారు. ఈ ర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలల నివాళులు అర్పించారు. ప్రిన్సిపల్ పి.ని మారి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

PRINCIPAL
S.CH.V.P.M.R.Govt. Degree College
Accredited "B" by NAAC
GANAPAVARAM-534198.(Eluru Dist.)

Dr. G. VENKATA RAMANA
M.A., M.Phil., Ph.D.
Lecturer in Telugu
S.Ch.V.P.M.R. Government Degree College
Ganapavaram, W.G. Dist., A.P. - 534 198

PRINCIPAL

NEWSLETTER COORDINATOR